# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.
DASHANEWS
.COM

శనివారం
16 08 2025

సంపుటి 1 సంచిక 108

పేజీలు : 06

UDYAM /
TS-09-0148996


## చరిత్రలో ఈ రోజు





**1886:** ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమహంస మరణం

**1909:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సర్దార్ బిరుదాంకితుడు గౌతు లచ్చన్న జననం (చిత్రంలో)

**1919:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 7వ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య జననం

**1920:** ఆంధ్రప్రదేశ్ 9వ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి జననం

**1958:** అమెరికన్ నటి, పాటగత్తె, పాటల రచయిత్రి మడోన్నా జననం.

**1981:** బాలీవుడ్ చలనచిత్ర నటుడు ఉపేన్ పటేల్ జననం.

**1996:** వేద పండితుడు, గాంధేయవాది, ప్రాచీన గ్రంథాల అనువాదకుడు చర్ల గణపతిశాస్త్రి మరణం

**2018:** భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి మరణం.

# ప్రపంచ వేదికపై తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెడతాం



**దశ, హైద్రాబాద్ :** రాష్ట్రానికి ఉన్న ఆర్థిక భారాన్ని అధిగమించి ప్రపంచ వేదికపై తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మనసుంటే మార్గం ఉంటుందన్న సూక్తిని బలంగా విశ్వస్తాను. మాకు సంకల్పం ఉంది. అందుకు అవసరమైన విజన్ ఉంది. ఆర్థిక భారం ఉన్నప్పటికీ శూన్యం నుంచి ఉన్నత శిఖరానికి రాష్ట్రాన్ని తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నాం. ప్రజల అండతో లక్ష్యం చేరుకునే వరకు విశ్రమించం..” అని గోల్కొండ వేదికగా

..మిగతా 2వ పేజీలో →

- * మాకు సంకల్పం, అవసరమైన విజన్ ఉంది..
- * గోల్కొండ వేదికగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..
- * ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ కి కోటి రూపాయల ప్రోత్సాహక చెక్కు అందజేత ..



## జిల్లా కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు సంబరాలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి

**దశ, రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి.జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి పుర ప్రముఖులను,అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేశారు.జిల్లాప్రగతినివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. గ్రామాణాభివృద్ధి,అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు,సివిల్ సప్లయ్,వైద్యఆరోగ్య శాఖ,విద్యాశాఖ,అగ్నిమాపక,ఐసిడిసి శాఖలకు సంబంధించిశకటాలుతిలకించినఅనంతరంపరిశ్రమలు,గ్రామాణాభివృద్ధి,వ్యవసాయం,ఉద్యానవన ,పౌర సరఫరాలు,విద్యుత్ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం తిలకించారు.ఉత్తమ సేవలు అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సి.వెంకటేశం,కార్యాలయసిబ్బందిఅబ్దుల్ అజీజ్ (టైపిస్ట్),లియాకత్ అలీ (ఆఫీసు సబార్డినేట్),ఇతర జిల్లా అధికారులకు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.పదవ తరగతి,ఇంటర్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్



రెడ్డి రంగారెడ్డి,వీర్లపల్లి శంకర్,టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి,జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి సంగీత,కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది,ప్రజలు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయింది: కేటీఆర్



**దశ, హైదరాబాద్:** పంద్రాగస్టు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయిందని, తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నో కులాలు, ఎన్నో మతాలు, ఎన్నో భాషలు, ఎన్నో రాష్ట్రాలు కలిగి ఉన్న వైవిధ్య భారతానికి స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ తరపున బీఆర్ఎస్ తరపున హృదయపూర్వకంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .



**దశ, నల్గొండ**

79వ భారత స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా నల్గొండ లో నిర్వహించిన కార్యక్రమంలో మన్త్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## చిక్కడపల్లిలో బంగారం దోపిడి

**దశ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొంత కాలంగా వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున నగరంలో మరో దొంగతనం జరిగింది. చిక్కడపల్లిలోని ఓ ఇంట్లో భారీగా బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. చిక్కడపల్లిలో నివాసముంటున్న రిటైర్డ్ ఉద్యోగినారాయణఇంట్లోశుక్రవారంతెల్లవారుజామున దొంగలు చొరబడ్డారు. ఇంట్లో ఉన్న 36 తులాల బంగారు ఆభరణాలతో పాటు విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ చోరీపై బాధితుడు నారాయణ చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



## పేదల అభివృద్ధి ధ్యేయంగా సీఎం పనిచేస్తున్నారు : మంత్రి ఉత్తమ్

**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లాను రాజకీయాలకి అతీతంగా సర్వతో ముఖాభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పి కే నరసింహ తో కలిసి పాల్గొన్నారు.

## మేడ్చల్ లో మరో సృష్టి

### అక్రమ సరోగసి ముఠాగుట్టు రట్టు చేసిన పోలీసులు!



**దశ, హైదరాబాద్:** అక్రమ సరోగసీ & ఎగ్ ట్రేడింగ్ సెంటర్ ముఠాగుట్టు రట్టు చేశారు మేడ్చల్ SOT, పేట్ బషీరాబాద్ పోలీసులు. పిల్లలు లేని జంటల ఆవేదనను డబ్బు కోసం వాడుకున్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ జిల్లా పెట్ బషీరాబాద్‌లోని మేడ్చల్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ప్రధాన నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి @ లక్ష్మి, గతంలోనే ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి (జె ఎన్ టి యూ లో కెమికల్ ఇంజనీరింగ్ చదివాడు). ఈ అక్రమ వ్యాపారంలో తల్లికి తోడుగా పనిచేస్తున్నాడని పోలీసులు గుర్తించారు.డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎగ్ డోనర్ లేదా సరోగేట్ మదర్‌గా చేయించి, లక్ష్మిరెడ్డి గ్యాంగ్ భారీ లాభాలు పొందింది. ఈ క్రమంలో, పోలీసులు నిందితుల వద్ద నుండి నగదు, ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, సిరంజీలు, గర్భధారణ మందులు, స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో లక్ష్మి నిందితురాలని పోలీసులు గుర్తించారు. సృష్టి ఫర్టిలిటీ హాస్పిటల్ ఉదంతంతో నగరంలో నకిలి ఫర్టిలిటీ సెంటర్లపై పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో సరోగసి, ఐవీఎఫ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న తల్లీకొడుకును అదుపులోకి తీసుకున్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..

02
శనివారం
16-8-2025
WWW.
DASHANEWS
.COM

దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి



ఎందరో మహానుభావుల కృషి, పోరాటం, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా 1947వ సంవత్సరంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకోవడం తోపాటు స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక రాజ్యం, శాంతి, అహింసల ప్రాతిపదికపై లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు తెలిపారు.



# జాతీయ జెండాకు అవమానం

**తిరోగమన సమయం మించిపోయిన ఎగురుతూనే ఉన్న జెండా...**

**ఎగురవేసిన వ్యక్తిపై స్థానికులు మండిపాటు...**

**దశ, పెద్ద అంబర్పేట:** జాతీయ జెండాకు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరులో అవమానం జరుగుతోంది. స్థానికంగా ఉన్న ఇష్టకామేశ్వరి దేవాలయం వద్ద స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకం ఎగురవేసిన స్థానిక నాయకులు సమయమించిపోయిన తర్వాత తిరోగమన గురించి మర్చిపోయారు. ఇది జాతీయ జెండాకు జరిగిన అవమానంగా భావిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎగురవేసిన వ్యక్తులపై మండిపడుతున్నారు. ఈ విషయమై స్థానిక పోలీసులు కూడా ఫిర్యాదు అందినట్లు విశ్వాసనీయ సమాచారం. ఇటువంటి ఘటనలు పునరుద్ధం కాకుండా సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



పసుమములలో తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు చెవుల చిరంజీవి ఆధ్వర్యంలో..

దశ, ఎల్ బి నగర్



## శ్రీకాంత్ చారి ని అమరత్వం మరవలేనిది: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ మహనీయుల చౌరస్తాలో తోటి తెలంగాణ ఉద్యమ కారుడు,మిత్రుడు అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 39వ జయంతి" వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్, భారస పార్టీ శ్రేణులతో కలిసి శ్రీకాంత్ చారి గారి విగ్రహంనికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో భారస పార్టీ నాయకులు పోచబోయిన జగదీశ్ యాదవ్,సత్యం, సాల్వా చారి, జక్కిడి రఘువీర్ రెడ్డి, ముదం కళ్యాణ్, రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .




చెన్నైలోని ప్రాంతంలోని వేల్స్ విద్యాలయ తంకాసి లో స్వతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి..




పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు లో గల సన్రైస్ హై స్కూల్లో కరస్పాండెంట్ గిరిధర్ ఆధ్వర్యంలో..



మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డితో మాజీ ఎంపిటిసి సత్యం ఆధ్వర్యంలో ...

# తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెడతాం

**మొదటి పేజీ తరువాయి**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ రాణిమహల్ లాన్స్‌లో ముఖ్యమంత్రి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాలాపన, సమ్మాన్ గార్డ్స్ కవాతు అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. పరిపాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ 20 నెలల కాలంలో తెలంగాణను దేశానికి రోల్ మాడల్‌గా నిలబెట్టాం. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి 8,21,651 కోట్ల అప్పులు, బకాయిలు ఉండగా, అందులో 6,71,757 కోట్ల అప్పు.. ఉద్యోగులు, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40,154 కోట్లు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, సింగరేణి, విద్యుత్, ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు 1,09,740 కోట్లు ఉండగా, వాటిపై అసలు రూపేణా 1,32,498 కోట్లు, వడ్డీ రూపేణా 88,178 కోట్లు మొత్తం కలిపి 2,20,676 కోట్ల రూపాయల డెట్ సర్వీసింగ్ చేసాం. ఎంతో శ్రమకోర్చి శాస్త్రీయమైన, ఎంతో లోతైన కసరత్తు చేసి సామాజిక తెలంగాణ సాధన కోసం స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభ ద్వారా ఆమోదించాం. ఆ బిల్లులను కేంద్ర ప్రభుత్వం సత్వరం ఆమోదించాలని కోరుతున్నాం. అలాగే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మా చిత్తశుద్ధిని నిరూపించుకున్నాం. సామాజిక తెలంగాణకు పునాది వేసిన రోజు ఫిబ్రవరి 4 వ తేదీని తెలంగాణ సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని నిర్ణయించాం. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్ ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టు, మెట్రో విస్తరణ, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డును కలిపే రేడియల్ రోడ్లు, వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు వంటి లక్ష్యాలతో తెలంగాణ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చే ప్రణాళికే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్. తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలు పోషించే పాత్ర అద్వితీయంగా ఉంటుంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు దేశ విద్యా రంగంలో గేమ్ ఛేంజర్లు కావడం ఖాయం. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు , డీజీపీ జితేందర్ తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ కి ఈ సందర్భంగా 1 కోటి రూపాయల ప్రోత్సహక చెక్కును ముఖ్యమంత్రి అందించారు.

# ఫామ్ హౌస్ లో డ్రగ్స్ పార్టీ?

**దశ, హైదరాబాద్:** హైదరాబాద్ నగర శివారులోని ఓ ఫామ్‌హౌస్.. ఆ ప్రాంగణంలో చాలా కార్లు ఆగి ఉన్నాయి.. వాళ్లు చూడటానికి ఇక్కడి వాళ్లు అస్సలే కాదు.. ఫుల్ సౌండ్.. డ్యాన్సులు చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. కట్ చేస్తే.. పోలీసులు ఎంట్రీ ఇచ్చారు.. ఇంకేముంది.. వాళ్ల అసలు బండారం బయటపడింది.. ఫామ్‌హౌస్ లో గుట్టుచప్పుడు కాకుండా లిక్కర్, డ్రగ్స్ పార్టీ జరుపుకుంటూ 51 మంది ఆఫ్రికన్లు పట్టుబడటం సంచలనంగా మారింది. వీరిలో 37 మంది మహిళలు ఉన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారంలోని ఎస్ కే ఎం ఫామ్‌హౌస్‌లో ఆఫ్రికన్ దేశస్తులు పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఫామ్ హౌస్‌లో డ్రగ్స్, లిక్కర్ పార్టీ జరుగుతోందని ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు నార్కోటిక్ బ్యూరో అధికారులతో కలిసి ఫామ్‌హౌస్‌పై దాడులు నిర్వహించారు. ఈ పార్టీలో పాల్గొన్న మొత్తం 51 మంది ఆఫ్రికన్లను అదుపులోకి తీసుకున్నారు. అయితే, అందరికీ డగ్స్ పరీక్షలు నిర్వహించగా.. అందులో ముగ్గురికి పాజిటివ్ నిర్ధారణ అయింది.. అనంతరం ఇమ్మిగ్రేషన్ అధికారులకు సమాచారం అందించారు.. వారు కూడా అక్కడకు చేరుకుని వారి వీసాలను పరిశీలిస్తున్నారు.విదేశీయులు పార్టీకి పర్మిషన్ తీసుకున్నారా.. లేదా..? విదేశీ మద్యం, డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయనే విషయాలపై పోలీసులు ఫోకస్ పెట్టారు. దాదాపు 100 మంది పోలీసు బందోబస్తుతో బాకారం ఎస్కేఎం ఫామ్‌హౌస్‌లో సోదాలు కొనసాగుతున్నాయి.



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నహనుమాన్ ప్రసాద్ ను ఉత్తమ ఉద్యోగిగా అభినందిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తదితరులు...



రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో....



అబ్దుల్లాపూర్ మండలం కవాడ్పల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో..



పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ రాజశ్రీ హైస్కూల్లో విద్యార్థుల తెలంగాణ మ్యాప్ విన్యాసంలో ...



న్యూ వరల్డ్ జర్నీ రీహాబిటేషన్ సెంటర్లో వ్యసనాపారులకు స్వతంత్ర దినోత్సవం గురించి వివరిస్తున్న నిర్వాహకులు రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు..



మైత్రి గ్రూప్ చైర్మన్ వంగేటి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో.....



రాజీవ్ గృహకల్పలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కల్లెం ప్రభాకర్ రెడ్డి తదితరులు...



పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ కల్వంచ లో కాంగ్రెస్ నాయకులు సామ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో....



ఆర్ కె నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లెపాక మల్లేష్ ఆధ్వర్యంలో......



అబ్దుల్లాపూర్మెట్ తాసిల్దార్ తహసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి.....

# డాక్టర్ నిర్లక్ష్యంతో గర్భిణీ అయ్యే అవకాశం కోల్పోయిన వివాహిత..

## న్యాయం చేయాలని హాస్పిటల్ ముందు బైఠాయించిన బంధువులు

**దశ, సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట జిల్లాలో రోజురోజుకు ప్రవేట్ వైద్యరంగం పలు విమర్శలకు తావిస్తుంది. గత కొన్ని రోజులుగా అర్హత లేని డాక్టర్లు, నకిలీ డాక్టర్లు, నకిలీ రేడియాలజిస్టులు, వైద్యం అందిస్తూ రోగుల ప్రాణాలతో జిల్లాలో చెలగాటమాడుతున్నారు. శుక్రవారం శ్రీ కంటి, ప్రసూతి ఆసుపత్రిలో జరిగిన సంఘటనతో బాధితులు హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. వివాహిత బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పెన్ పహాడ్ మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన కర్నాటి లింగయ్య తన భార్య ప్రవళికకు ప్రెగ్నెన్సీ రావడంతో ఎంతో ఆనందంగా ఆస్పత్రికి తీసుకువచ్చాడు. పేషెంట్ ని పరీక్షించిన గైనకాలజిస్ట్ డాక్టర్ వివిధ రకాల పరీక్షలు జరిపి ఫాలోపియన్ ట్యూబ్ లో ప్రెగ్నెన్సీ నిర్ధారణ చేసి అబార్షన్ చేయాలని సూచించింది. అయితే పేషంట్ బంధువులు అబార్షన్ చేయడానికి ఒప్పుకున్నాక కూడా పలు రకాల పరీక్షల




పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆలస్యం చేయడంతో పేషెంట్ పరిస్థితి విషమంగా మారింది. దీంతో పేషెంట్ ప్రాణాలకు ప్రమాదం ఉందని భావించిన బంధువులు వెంటనే ఆమెను మరో ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించి సర్జరీ చేయించారు. సర్జరీ చేయడం వల్ల మరో సారి గర్భిణీ అయ్యే అవకాశం సన్నగిల్లిందని, ఇప్పటికే మొదటి సంతానం బలహీనంగా ఉందని, మళ్లీ మరోసారి సంతానం కలగదని ఆవేదనతో ఉన్నామని, కేవలం డాక్టర్ నిర్లక్ష్యం వల్లనే సంతానం కలిగే అవకాశం తగ్గిపోయాయని, శారీరకంగా బలహీన పడడంతో పాటు ఆర్థికంగా దెబ్బతిన్నామని తమకు న్యాయం చేయాలని హాస్పిటల్ నందు ధర్నాకు దిగారు. ఈ విషయంపై డాక్టర్ స్వాతి రెడ్డిని వివరణ అడగగా వైద్యం చేసిన మాట నిజమే కానీ ఇందులో మా తప్పు ఏమీలేదని, పద్ధతి ప్రకారమే వైద్యం అందించామని తెలిపారు.

దశ
నిజం.. నిర్భయంగా..
04
శనివారం
16-8-2025
WWW.
DASHANEWS
.COM



మల్కాజిగిరి పోలీస్ స్టేషన్లో సిఐ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. (దశ, మల్కాజ్గిరి )

రాచకొండ కమిషనరేట్ పరిధిలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కమిషనర్






గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ లో చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో..




తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందికి రెయిన్ కోట్లు అందజేస్తున్న కమిషనర్ అమరేందర్ రెడ్డి..

దశ, మంచిర్యాల



తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ రాజలింగు మోతె ఆధ్వర్యంలో...

దశ, మంచిర్యాల




శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో



నేరేడుమెట్ పోలీస్ స్టేషన్ లో స్వతంత్ర దినోత్సవం వేడుకలను సిఐ సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. (దశ, మల్కాజ్గిరి )

దశ తార్నాక



79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా తార్నాక చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## 1999

కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన కార్గిల్ సైనికులకి మేమున్నామంటూ కార్గిల్ నుండి 540 మంది వీరమరణం పొందిన వారిలో మల్లాపూరు కు చెందిన సర్జంట్ పీవీఎన్ రవిప్రసాద్(వాయు సేన) సతీమణి కుటుంబాన్ని ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు ఆమెను ఘనంగా సత్కరించారు. కార్గిల్‌లోని 8 మౌంటెన్ హెడ్‌క్వార్టర్స్‌కి చెందిన ప్రతినిధులు వచ్చి, రవిప్రసాద్ కుటుంబానికి ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వొడితెల ప్రణవ్ జన్మదిన వేడుకలు

**దశ, హుజూరాబాద్:** జనహృదయ నేత, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వొడితెల ప్రణవ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరిగాయి. అభిమానులు, కార్యకర్తల కోలాహలం మధ్య అర్ధరాత్రి నుంచే ఆయన నివాసంలో వేడుకలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా ప్రణవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

దశ, నాచారం





## రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్..

**దశ, హైదరాబాద్:.** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన "ఎట్ హోమ్" కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పుట్టిన రోజును పురస్కరించుకుని జిష్ణుదేవ్ వర్మ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎట్ హోమ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో పాటు ఇతర ఉన్నతాధికారులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# బాటసింగారం సహకార బ్యాంకు చైర్మన్ గా కొత్తపల్లి జైపాల్ రెడ్డి



**దశ, అబ్దుల్లాపూర్మెట్ :** బాటసింగారం సహకార బ్యాంకు చైర్మన్ గా పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పసుమాములకు చెందిన కొత్తపల్లి జైపాల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాత్రి ఆదేశాలు రావడంతో శుక్రవారం ఉదయం బాధ్యతలు చేపట్టి స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. గతంలో చైర్మన్గా పని చేసిన భరత్ కుమార్ పై పలు నిధుల దుర్వినియోగం ఆరోపణలు రావడంతో ప్రభుత్వం భరత్ కుమార్ ను తొలగిస్తూ అదేవిధంగా సహకార సంఘాలకు పదవి కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ అందులో భాగంగా జైపాల్ రెడ్డి ని చైర్మన్ గా నియమించారు . ఈ సందర్భంగా చైర్మన్ గా నియామకమైన జైపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు సేవలను రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తూ తన వంతు కృషి చేస్తానన్నారు. ఎటువంటి అవినీతి అక్రమాలకు తావివ్వకుండా తాను పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు జైపాల్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు . కాగా జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ అధ్యక్షులుగా ఇప్పటికే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అబ్దుల్లాపూర్ మేట్ కేంద్రంలోని బాటసింగారం రైతు సహకార సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి



బాటసింగారం బ్యాంక్ చైర్మన్ గా శుక్రవారం నియామకమైన కొత్తపెల్లి జైపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పలువురు నాయకులు...



బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారి వ్యక్తిగత సహాయకులు కుంభం శ్రీనివాస్ తండ్రి కుంభం నారాయణ యొక్క దశదిన కార్యక్రమానికి నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమండ్ల గ్రామంలో హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన రైతు బంధు జిల్లా మాజీ చైర్మన్, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ కళ్లెం ప్రభాకర్ రెడ్డి , సామ ప్రభాకర్ రెడ్డి తదితరులు

(దశ, చిట్యాల )

**దశ సూర్యాపేట ప్రతినిధి**




సిపిఐ పార్టీ కార్యాలయంలో జెండావిష్కరణ కార్యక్రమం



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్



సూర్యాపేట మున్సిపాలిటీలో జెండా ఆవిష్కరణ చేసిన అదనపు కలెక్టర్ రాంబాబు



వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన చైర్మన్ వేణారెడ్డి.



ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# దశ
నిజం.. నిర్భయంగా..




అబ్దుల్లాపూర్ మెట్ మండలం తారమాతిపేట్ లయోలా మోడల్ స్కూల్‌లో.....



**దశ సూర్యాపేట ప్రతినిధి**



వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో




వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో



లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఆధ్వర్యంలో..



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమం

**దశ, అడ్డగూడూర్**



అమృత్ సరోవర్ పథకంలో భాగంగా జెండా ఆవిష్కరణ



పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధి రావినారాయణరెడ్డి కాలనీలో



నల్గొండ జిల్లా కేంద్రంలో గల మహిళా డిగ్రీ కళాశాలలో లెక్చరర్లు ....



పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ లక్ష్మారెడ్డి పాలెం కాలనీ సంక్షేమ సంగం ఆధ్వర్యంలో

## ఒప్పందం కుదరకుండానే ముగిసిన
# ట్రంప్, పుతిన్ భేటీ

**దశ, హైదరాబాద్:** అలస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన కీలక భేటీ ముగిసింది. అయితే ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఎలాంటి ఒప్పందం కుదరకుండానే చర్చలు ముగిశాయి. భేటీ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఇరువురు నేతలు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. సమావేశం ఫలప్రదంగా సాగినట్లు పేర్కొన్నారు. చాలా అంశాలు చర్చకు వచ్చినట్లు తెలిపారు. ఈ చర్చల్లో ఎంతో పురోగతి ఉందన్నారు. అయితే కొన్నివిషయాల్లో సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు. తుది ఒప్పందం మాత్రం కుదరలేదన్నారు. చాలా అంశాలను ఇద్దరం అంగీకరించామని, అయితే కొన్ని ఇంకా మిగిలే ఉన్నాయన్నారు. అన్ని విషయాలను పరిష్కరించుకొని అధికారికంగా అగ్రిమెంట్‌పై సంతకం చేసే వరకు ఒప్పందం తుది కాదన్నారు. త్వరలోనే తాను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, యురోపియన్ యూనియన్ నేతలతో మాట్లాడతానని ట్రంప్ తెలిపారు. తాను మళ్లీ పుతిన్‌ను కలుస్తానని చెప్పగా, తదుపరి సమావేశం మాస్కోలో అని పుతిన్ పేర్కొన్నారు.

పుతిన్ మాట్లాడుతూ.. అలస్కా సమావేశం చాలా నిర్మాణాత్మకంగా జరిగిందన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు తాను నిజాయతీగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశం వివాదానికి ముగింపు పలకడానికి ప్రారంభ స్థానంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. ట్రంప్‌తో తనకున్న సంబంధం వ్యాపారం లాంటిదని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాల విషయాలలో క్లిష్ట కాలంలో అధ్యక్షుడు ట్రంప్‌తో మాస్కో మంత్రి సంబంధాలు ఏర్పరుచుకుందని పుతిన్ వెల్లడించారు. ట్రంప్ అధికారంలో ఉండి ఉంటే ఉక్రెయిన్‌తో రష్యాకు యుద్ధం వచ్చి ఉండేదని కాదని పుతిన్ మరోమారు పేర్కొన్నారు.

